
ప్రభాత తెలుగు దినపత్రిక jayabheridaily.com
# జయభేరి
సజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
26-05-2024
ఆదివారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | ... : 277 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889



# 5 ఏళ్లు.. ఐదుగురు ప్రధానులు


భారత కూటమిలోని పార్టీలను లక్ష్యంగా చేసుకుని ప్రధాని నరేంద్ర మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీహార్ రాజధాని పాట్నాలోని పాట్లీపుత్రలో ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడమే ఎన్డీయే లక్ష్యమైతే, ఐదేళ్లలో ఐదుగురు ప్రధానమంత్రులను ఇవ్వడమే INDI అలయెన్స్ లక్ష్యమన్నారు.

**జయభేరి, పాట్నా, మే 25**

ఈ పథకం కింద గాంధీ కుటుంబానికి చెందిన కొడుకు నుండి ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత భార్య వరకు అందరి పేర్లు ఈ రేసులో ఉన్నారని ఎద్దేవా చేశారు.భారత కూటమిలోని కుటుంబ సభ్యులందరూ కలిసి ప్రధాని కుర్చీకి సంబంధించి మ్యూజికల్ చైర్స్ ఆడాలని కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. బంధుప్రీతి అంశంపై ర్యాలీలో ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్‌ను కూడా ప్రధాని మోదీ కార్నర్ చేశారు. ఎల్ఈడీ యుగంలో బీహార్‌లో లాంతరు కూడా ఉండేదన్నారు. కానీ ఇది అలాంటి లాంతరు, ఇది ఒక ఇంటిని మాత్రమే ప్రకాశిస్తుంది. ఈ లాంతరు బీహార్‌లో చీకటిని వ్యాపింపజేసిందని ధ్వజమెత్తారు. కాగా, RJD ఎన్నికల గుర్తు లాంతరును చూపిస్తూ పరోక్షంగా విమర్శించారు ప్రధాని.పాట్నా ర్యాలీలో విపక్షాలను ఉద్దేశించి ప్రధాని

...మిగతాది 2 లో

# కాంగ్రెస్ మైండ్ గేమ్ గులాబీ చిక్కేనా



2 లో

రాజకీయ వ్యూహాల్లో ప్రత్యర్థుల్ని మానసికంగా బలహీనం చేయడం కూడా కీలకం. కొత్త తరహా రాజకీయాల్లో ఇది మరీ ఎక్కువగా ఉంది. ప్రత్యర్థుల్ని ఆవేశపడేలా చేసి తప్పులు చేసే ప్రోత్సహించడం అనే రాజకీయ వ్యూహం చాలా కాలంగా పార్టీల నేతలు అమలు చేస్తున్నారు. ఎలాంటి కఠిన పరిస్థితులు ఎదురైనా స్థిమితంగా ఉన్న రాజకీయ నాయకుడే కాస్త ఆలస్యమైనా అధికారాన్ని అందుకుంటారు. ఆవేశ పడటమో లేకపోతే తన స్థాయి ఎంతో అని ఊహించుకుని బిగబట్టుకుని ఉండటమో చేస్తే రాజకీయంగా విఫలమవుతూ ఉంటారు.




# చేతకాని ప్రభుత్వం ఇది

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ భవన్ లో భారత రాష్ట్ర సమతి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి పదేళ్లు కావస్తున్న సందర్భంగా గత పదేళ్లలో ఉపాధి కల్పనలో మేము చేసిన అభివృద్ధిని చెప్పాల్సిన అవసరముంది. నీళ్లు, నిధులు, నియామకాలు ఈ మూడింటి ప్రతిపాదికనే తెలంగాణ ఉద్యమం జరిగింది. ఉపాధి కల్పన రంగంలో కేసీఆర్ గారి ప్రభుత్వం సాధించిన విజయాలను మీ ద్వారా తెలిపే ప్రయత్నం చేస్తానని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విద్యార్థులకు ఉద్యోగాల్లో జరిగిన అన్యాయం పై కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేశారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రపతి ఉత్తర్వులను ఇష్టానుసారంగా తుంగలో తొక్కినయ్. జనరల్ కేటగిరీని నాన్ లోకల్ పేరుతో తెలంగాణ యువతకు ఎంతో అన్యాయం చేసింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. భారత దేశంలో ఏదైనా రాష్ట్రంలో అటెండర్ నుంచి గ్రూప్ వన్ దాకా 95 శాతం ఉద్యోగాలను స్థానికులే ఇచ్చిన రాష్ట్రమేదైనా ఉందా? కాంగ్రెస్, బీజేపీ లకు నేను సవాల్ చేస్తున్నా. దీనిపై సమాధానం చెప్పాలె. ప్రధాని వద్దకు వెళ్లి ఒత్తిడి తెచ్చి తెలంగాణలో స్థానికులకే 95 శాతం రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కేసీఆర్ దే. 95 శాతం స్థానిక రిజర్వేషన్లు దేశంలో మన దగ్గర మాత్రమే ఉన్నాయి. విద్యార్థులు, వారి తల్లితండ్రులు, నిరుద్యోగులు అంతా ఇది అర్థం చేసుకోవాలని కోరుతున్నా. ఉమ్మడి రాష్ట్రంలో 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. అప్పుడు మొత్తం రాష్ట్రంలో పదేళ్లలో వారు భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాలు 24,086 మాత్రమే. అందులో 42 శాతం తెలంగాణను అనుకుంటే మనకు వచ్చింది 10 వేలు మాత్రమే. ఏడాదికి వెయ్యి ఉద్యోగాలే.

...మిగతాది 2 లో






# పోటాపోటీగా దశాబ్ది వేడుకలు

**జయభేరి, హైదరాబాద్, మే 25:**

కొత్తగా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ తొలిసారి తమ ఆధ్వర్యంలో జరిపే రాష్ట్ర ఆవిర్భవ వేడుకలను ఎంతో వైభవంగా జరపాలని అనుకుంటోంది. గత పదేళ్లుగా యావత్ తెలంగాణ సెంటిమెంట్ ను కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగాయి. ప్రత్యేక రాష్ట్రం కోసం చావు నోట్లో తల పెట్టి మరీ సాధించుకున్నానని గత పదేళ్లుగా సెంటిమెంట్ ను

...మిగతాది 2 లో


# జూన్ లో పదవుల జాతర



**జయభేరి, హైదరాబాద్, మే 25:**

సార్వత్రిక సమరం ముగియడంతో ఇప్పుడు అంతా స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులపై ఫోకస్ పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిమందికి నామినేటేడ్ పదవులు వరించినా, ఇంకా భర్తీ చేయాల్సినవి చాలానే ఉన్నాయి. పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు గడువు

...మిగతాది 2 లో



# సాఫ్ట్‌వేర్ వివాహిత మర్డర్ కేసు

**జయభేరి, హైదరాబాద్, మే 25**

చిన్న గొడవ నేపథ్యంలో భార్యను అత్యంత దారుణంగా కత్తితో హత్య చేశాడు ఓ భర్త.. ఆ తర్వాత మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోయాలని పథకం వేశాడు. కుదరక ఇంట్లోనే గ్యాస్ సిలిండర్ లీక్ చేసే ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత ఆత్మహత్య డ్రామా ఆడాడు. ఇదంతా బాచుపల్లి

...మిగతాది 2 లో

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

» సోషల్ మీడియా వార్




**జయభేరి, హైదరాబాద్, మే 25**

తెలంగాణ రాజకీయాలు జోరు తగ్గట్లేదు. ఫీల్డ్ లో కన్నా ఆన్ లైన్లోనే అసలు రాజకీయం నడుస్తోంది.పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో లీడర్లు అంతా రిలాక్స్ అయ్యారు. కానీ సోషల్ మీడియాలో మాత్రం నిరంతరం పోరాటం జరుగుతూనే ఉంది. ఈ క్రమంలో భారత రాష్ట్ర సమితికి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలపై వరుసగా కేసులు నమోదుతున్నాయి. పేక్ ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు ఫిర్యాదు చేయడం ,కేసులు పెట్టడం కామన్ గా మారిపోయింది. ఇలా కేసులు పెట్టడం ఏమిటని .. అలాంటి కేసులు పెట్టాల్సి వస్తే ఎక్కువగా సీఎం రేవంత్ రెడ్డి మీదనే పెట్టాల్సి వస్తుందని

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ మైండ్ గేమ్ గులాబీ చిక్కేనా

అధికారం పోతే ప్రతిపక్ష నేతలకు కనీస గౌరవం దక్కదు.. దానికి తగ్గట్లుగానే రాజకీయం చేయాలి. తాము ఒకప్పుడు శాసించామంటే.. కుదరదు. ఇలాంటి రాజకీయ పరిస్థితులతో మైండ్ గేమ్ ఆడేందుకు.. మానసికంగా ఒకరినొకరు ఇబ్బంది పెట్టేందుకు నేతలు వాడుకుంటున్నరు. ఏపీలో ఇప్పటి వరకూ అలాంటి రాజకీయం జరిగింది. ఇప్పుడు తెలంగాణలోనూ అదే రాజకీయం జరుగుతోందని.. కానీ రేవంత్ రెడ్డి చాలా వ్యూహాత్మకంగా ప్రతిపక్ష నేత కేసీఆర్ ను మానసికంగా బలహీనం చేస్తున్నారని అంటున్నారు.తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ను ఆహ్వానించాలని రేవంత్‌రెడ్డి నిర్ణయించారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత కూడా కావడంతో ప్రోటోకాల్ ప్రకారం ఆయనకు ప్రాధాన్యత ఉంటుందని చెబుతున్నారు. జూన్ 2న జరిగే ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ హాజరవుతున్నారు. ఇదే వేదికపై కేసీఆర్‌కు సన్మానం కూడా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ కోసం ఉద్యమించిన వారిలో చాలా మందికి సన్మానం చేస్తామని ఇప్పటి వరకూ కేసీఆర్ లిచి ఉంటారు. ప్రభుత్వం తరపున చాలా మందిని సన్మానించి ఉంటారు. కానీ ఇలాంటి ఆహ్వానం కేసీఆర్ కే వస్తే ఎలా ఉంటుంది. అది గౌరవం కన్నాఎక్కువగా అవమానం అని ఫీలయ్యే అవకాశాల ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఇలాంటి ఆహ్వాన్ని కేసీఆర్‌కు పంపబోతోంది.అయితే ప్రభుత్వ వెర్షన్ మాత్రం వేరేగా ఉంది. ప్రధాన ఉద్యమకారుడిగా, తెలంగాణ తెచ్చిన గొప్ప నాయకుడిగా, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాబట్టి సోనియాతోపాటు కేసీఆర్ ను కూడా ఘనంగా సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయిఅయితే తెలంగాణ సాధనలో ఓ వ్యక్తిగా కేసీఆర్ ను గుర్తించి సన్మానం చేయడం అంటే ఆయన ప్రాధాన్యాన్ని తగ్గించడమేనని బీఆర్ఎస్ భావించే అవకాశం ఉంది. ఎందుకంటే తెలంగాణ బాపుగా కేసీఆర్ కు కీర్తిని బీఆర్ఎస్ ఇప్పటికే ఇచ్చింది. ఆ విధంగానే పిలుస్తున్నారు కూడా. తెలంగాణను సోనియా ఇచ్చిందని కాంగ్రెస్ నేతలు చెబుతారు. కానీ తెలంగాణను సోనియా ఇవ్వలేదని కేసీఆర్ గుంజుకొచ్చారని బీఆర్ఎస్ నేతలు అంటారు. అసలు తెలంగాణ జాతిపితను ఇలా తక్కువ చేసేందుకే సన్మానం పేరుతో ఆహ్వానిస్తున్నారని బీఆర్ఎస్ అనుకునే పరిస్థితులు ఉన్నాయి. కేసీఆర్ కు అధికారిక ఆహ్వానం అందిన తర్వాత బీఆర్ఎస్ స్పందించే అవకాశం ఉంది. తెలంగాణ తల్లిగా సోనియాను కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్ట్ చేస్తోంది. సోనియా ఇవ్వకపోతే అసలు తెలంగాణ వచ్చేది కాదని మొదటి నుంచి చెబుతున్నారు. ఈ విషయంలో ఎవరి వాదన ఎలా ఉన్నా..తెలంగాణ సాధన విషయంలో కేసీఆర్ ప్రాధాన్యాన్ని తక్కువ చేసి.. సోనియాను హైలెట్ చేసేందుకే.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను ధూంధాంగా నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ వర్గాలు గట్టిగా భావించే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ వ్యూహం చూస్తే..తెలంగాణ క్రెడిట్ ను కేసీఆర్ కు దూరం చేసే వ్యూహమని సులువుగానే అర్థమవుతుంది. అదే సమయంలో.. కేసీఆర్ ను మానసికంగా ఇబ్బందిపెట్టే వ్యూహమని భావిస్తున్నారు. తెలంగాణ అంటే కేసీఆర్ అనే పరిస్థితి ఉండేదని ఇప్పుడు అలాంటిది గుర్తుకు రాకుండా సోనియాను హైలెట్ చేస్తున్నారని..సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కూడా అందుకేనని అనుకుంటున్నారు. తెలంగాణ సాధన కోసం చావు నోట్లో తలపెట్టానని చెప్పే కేసీఆర్ కు ఈ పరిణామాలు ఇబ్బంది పెట్టేవే. అదే సమయంలో రేవంత్ రెడ్డి అంటే కేసీఆర్ ఏ మాత్రం సదభిప్రాయం లేదు. ఆయనను లిల్లీ పుట్ లీడర్ గా చాలా సార్లు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన తర్వాత అభినందనలు కూడా తెలియచేయలేదు. కనీసం రేవంత్ రెడ్డి అనే పేరును కూడా ఆయన నోటి నుంచి వచ్చిన సందర్భాలు తక్కువే. అలాంటి నేత నుంచి సన్మానం పొందాలనే ఆలోచనే కేసీఆర్ ను ఆవేదనకు గురి చేస్తుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ కూడా ఇలాంటి ఎఫెక్ట్‌నే కోరుకుంటోంది. కేసీఆర్ ను మానసికంగా ఎంత బలహీనం చేస్తే.. ఆయన రాజకీయంగా అంత బలహీనపడతారని.. అనుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ఈ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ తాను రేవంత్ కంటే ఎంతో ఉన్నతుడినని అనుకుంటున్నారని..దానికి తగ్గట్లుగానే ఎప్పుడు అవకాశం వచ్చినా కేసీఆర్ కు తన హోదాను గుర్తు చేసే ప్రయత్నం రేవంత్ చేస్తున్నారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. కాలి తుంటి విరిగి ఆస్పత్రిలో ఉన్నప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి ఆయన్ని పరామర్శించారు. ఇది ఓ రకమైన రివెంజ్ అన్న ప్రచారాన్ని కాంగ్రెస్ నేతలు చేశారు. ఇప్పటి వరకు కేసీఆర్‌రేవంత్ ముఖాముఖి ఎదురుపడిన సందర్భాలు లేవు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా హాజరుకావడం పరస్పర గౌరవానికి సంబంధించిన అంశమనీ, దానిలో భాగంగానే ప్రధాని మోడీ నిర్వహించిన అధికారిక సభకు స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారని కేసీఆర్ కూడా రావాలని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తూ కేసీఆర్ పై ఒత్తిడి పెంచే ప్రయత్నాలు చేస్తున్నాయి. తెలంగాణ సాధన లో కేసీఆర్ పాత్ర పరిమితమేనని చెప్పేందుకు .. ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సోనియా ముందుకు తెస్తున్నారన్నది బహిరంగరహస్యం. అదే సమయంలో చాలా వరకూ కేసీఆర్ ఆనవాళ్లను తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. టీఎస్ స్థానంలో టీజీగా మార్చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ కూడా చెపట్టబోతున్నారు. వచ్చే కొద్ది రోజుల్లో కేసీఆర్ ముద్ర ఉండే వాటిని తప్పించే అవకాశం ఉంది. ఇదంతా కేసీఆర్ పై మానసిక రాజకీయంలో పైచేయి కోసం చేస్తున్న ప్రయత్నాలే అనుకోవచ్చు. కేసీఆర్ , బీఆర్ఎస్ రేవంత్ ప్రయత్నాలు ఎలా తిప్పికొడతారన్నది కీలకం. రేవంత్ ది పైచేయి అయితే మానసికంగా బలహీనపడితే అది బీఆర్ఎస్ క్యాడర్ లో స్థైర్యాన్ని మరింత తగ్గించే ప్రమాదం ఉంటుంది.

## పోటాపోటీగా దశాబ్ది వేడుకలు

పోగేసుకున్న కేసీఆర్ కు ఈ ఆవిర్భవ వేడుకల ద్వారా ఎలాగైనా ఝలక్ ఇవ్వాలని చూస్తోంది కాంగ్రెస్. అందుకే ఈ సారి గట్టిగానే సోనియా, రాహుల్ గాంధీల వలనే తెలంగాణ తెచ్చుకున్నామని చెప్పే ప్రయత్నాలు ముమ్మరం చేద్దామని భావిస్తోంది కాంగ్రెస్ సర్కార్. అఫిషియల్ గా కాంగ్రెస్ జరుపుతున్న ఉత్సవాలకు ధీటుగా కేసీఆర్ గొప్పదనాన్ని ప్రజలలోకి మరింగా తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పక్కాగా ప్లాన్ చేస్తోంది. ఒకవేళ పబ్లిక్ గా ఎన్నికల కమిషన్ ఒప్పుకోకుంటే తెలంగాణ భవన్ లో ధూం ధాంగా నైనా నిర్వహించుకోవాలనుకుంటోంది బీఆర్ఎస్. అయితే తాము జరుపుకునే ఆవిర్భవ వేడుకల ద్వారా తెలంగాణ ప్రజానీకానికి స్పష్టమైన సంకేతం ఇవ్వాలని, అలాగే కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే లా జరుపుకోవాలని, పార్టీకి పునర్వైభవం తెచ్చేలా జరగాలని బీఆర్ఎస్ అగ్రనేతలు కసరత్తు చేస్తున్నారని సమాచారం. కేసీఆర్‌ను తెలంగాణ జాతిపితగా అభివర్ణించే ఆ పార్టీ నేతలు.. అదే లెగసీని ఇలాగే కొనసాగించడానికి ప్రభుత్వం నిర్వహించే ప్రోగ్రామ్‌ను తలదన్నే రీతిలో నిర్వహించాలనే స్థాయిలో బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంటోందని సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఈ విషయంపై క్లారిటీ రానుంది.తెలంగాణ ఆవిర్భవ వేడుకల నిర్వహణ పై ఇంకా బీఆర్ఎస్ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కానీ సీనియర్ నేతలు, జిల్లాల ఇన్ ఛార్జిల సూచనలు, సలహాలు తీసుకుని వేడుకలను జరిపించేందుకు బీఆర్ఎస్ సమాయాత్తం అవుతున్నట్లు సమాచారం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్ల పాటు అధికారంలో ఉండి ప్రభుత్వ ప్రోగ్రామ్‌గానే నిర్వహించిన బీఆర్ఎస్ ఇప్పుడు ప్రతిపక్ష హోదాలో ఫస్ట్ టైమ్ తెలంగాణ భవన్‌లో నిర్వహించడానికి సమాయత్తమవుతున్నది. కేసీఆర్‌ను తెలంగాణ తెచ్చిన హీరోగా నిలబెట్టాలనుకుంటున్నది. పదేండ్ల పాలనా ఫలాలను ప్రదర్శించడమే కాకుండా.. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో రాజకీయ పార్టీని స్థాపించి ఉద్యమానికి ఊపిరులూదిన ఘట్టాలన్నింటినీ ప్రజలకు తెలిసేలా ఫొటో ఎగ్జిబిషన్‌ను పెట్టి ప్రజల్లోకి బలమైన మెసేజ్‌ను తీసుకెళ్లాలన్నదే ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తున్నది.తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియాగాంధీ అంటూ కాంగ్రెస్ బలంగా చెప్తున్న పరిస్థితుల్లో రాష్ట్ర సాధనకు యావత్తు తెలంగాణ ప్రజలను ఉద్యమంలోకి దూకించి సోనియాగాంధీని ఒప్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ ఈ ప్రోగ్రామ్ ద్వారా చెప్పాలనుకుంటున్నది. టీఆర్ఎస్‌ను స్థాపించిన తర్వా త మంత్రి పదవులను, అధికారాన్ని ఉద్యమం కోసం త్యాగం చేసి రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్, గులాబీ లీడర్లు కృషి చేశా రని అప్పటి జ్ఞాపకాలను కూడా ఈ కార్యక్రమం ద్వారా ప్రజల కు వివరించాలని భావిస్తున్నది. ఏ లక్ష్యం కోసం రాష్ట్రాన్ని తెచ్చుకున్నామో ఆ ఆకాంక్షలకు ఆచరణ రూపం ఇచ్చి పదేండ్లలో తెలంగాణను సంక్షేమ అభివృద్ధి రంగాల్లో దేశానికే ఆదర్శంగా కేసీఆర్ తన పాలనా చతురతతో తీర్చిదిద్దారనే అంశాన్ని కూడా నొక్కిచెప్పాలనుకుంటున్నదిరాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ పాత్ర మాత్రమే కాక సబ్బండ వర్ణాలు ఉద్యమంలోకి దూకాయని, 1200 మంది విద్యార్థులు, యువత, తెలంగాణ ప్రజలు ప్రాణత్యాగం చేశారన్న అంశాన్ని అధికారిక ఉత్సవాల ద్వారా కాంగ్రెస్ ఎస్టాబ్లిష్ చేయదల్చుకున్నది. సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం పార్టీ నష్టపోయినా ప్రజల త్యాగాలు, ఆకాంక్షల మేరకు కఠిన నిర్ణయం తీసుకున్నారని, ఆమె ఈ నిర్ణయం తీసుకుని ఉండకపోతే రాష్ట్రం ఏర్పడేదే కాదని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. కానీ కేసీఆర్ పదేండ్ల పాటు క్రెడిట్ కొట్టేసి ప్రజల ఉద్యమ స్ఫూర్తిని, అమరవీరుల త్యాగాలను చిన్నచూపు చూశారని పేర్కొంటున్నది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సీపీఐ, సీపీఎం, తెలంగాణ జన సమితి నేతలు భేటీ

▶▶ తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం

జయభేరి, హైదరాబాద్ మే 25:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సీపీఐ, సీపీఎం, తెలంగాణ జన సమితి నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జూలకంటి రంగారెడ్డి, ఎస్.వీరయ్య, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, మల్లు రవి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, బొంతు రామ్మోహన్, తదితరులు హాజరయ్యారు. నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక, చివరి రోజు ప్రచార సరళిపై నేతలు చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై రేవంత్ రెడ్డి సమీక్షించారని ఎమ్మెల్సీ మహేశ్కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సీపీఐ, సీపీఎం, జన సమితి పార్టీలు పూర్తిగా కాంగ్రెస్కు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే తమ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రజాస్వామ్యం బతకాలంటే తీన్మార్ మల్లన్న గెలవాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ను గెలిపించేందుకు సీపీఐ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పొత్తులో భాగంగా సీపీఐగా కాంగ్రెస్కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామన్న ఆయన, మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్కు వ్యతిరేకంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతుగా నిలిచామని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ తమ మద్దతు హస్తం



పార్టీకి ఉంటుందని ఇప్పటికే స్పష్టం చేశామని, మార్పు కోసం అందరం కలిసి కాంగ్రెస్ను గెలిపించాలని కోరారు. ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేసేందుకు హస్తం పార్టీని గెలిపించాలని కోరుతున్నామన్న ఆయన, ప్రజా సంక్షేమం వర్ధిల్లాలంటే తీన్మార్ మల్లన్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పల్లా రాజేశ్వర్ రెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నెల 27న పోలింగ్ జరగనుండగా, అదే రోజు సాయంత్రం ఫలితాలను వెల్లడించనున్నారు

## 5 ఏళ్లు.. ఐదుగురు ప్రధానులు

మోదీ మాట్లాడుతూ, ఎన్నికల ఫలితాలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ రావడం మొదలయ్యాయి. ఈ భారత కూటమి వ్యక్తులు ఎప్పుడు EVMలను దుర్వినియోగం చేయడం ప్రారంభించారో మీకు అర్థమైంది. అంటే ఎన్డీయే విజయానికి సంబంధించిన ఎగ్జిట్ పోల్ వచ్చేసిందన్నారు ప్రధాని మోదీ. జూన్ 4న పాటలీపుత్ర తోపాటు దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించనుందన్న మోదీ.. ఆరో దశ ఓటింగ్‌ను ప్రస్తావిస్తూ, ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇది ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు కాదని ప్రధాని మోదీ అన్నారు. దేశ ప్రధానిని ఎన్నుకునేందుకే ఈ ఎన్నికలు. భారతదేశానికి ఎలాంటి ప్రధాని కావాలి? ఈ శక్తివంతమైన దేశం యొక్క శక్తిని ప్రపంచం ముందు ప్రదర్శించగల అటువంటి ప్రధాని భారతదేశానికి అవసరం. మరోవైపు, వారు భారతదేశ కూటమికి చెందినవారు. 5 సంవత్సరాలలో 5 PM ఇవ్వాలనేది వారి ప్లాన్. ఈ పథకానికి పోటీదారులు - గాంధీ కుటుంబం కుమారుడు, SP కుటుంబం కుమారుడు, NC కుటుంబం కుమారుడు, NCP కుమార్తె, TMC కుటుంబ మేనల్లుడు, AAP పార్టీ అధినేత భార్య, నకిలీ శివసేన కుటుంబం లేదా RJD కుటుంబం కుమారుడు. కుమారుడు లేదా కుమార్తె. భారతదేశంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండవని రాజ్యాంగం చెబుతోందన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండవని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారని, కానీ RJDకాంగ్రెస్ ప్రతిపక్ష కూటమి ఎస్సీఎస్టీఓబీసీల కోటాను రద్దు చేసి మతం ప్రాతిపదికన తమ ఓటు బ్యాంకుకు రిజర్వేషన్ కల్పించాలని చూస్తోందన్నారు. ఆర్జేడీకాంగ్రెస్‌లు కలిసి యాదవ్, కుర్మీ, కుష్వాహా, తేలి, కన్హు, నిషాద్, పాశ్వాన్, ముసాహర్ కుటుంబాల రిజర్వేషన్లను దోచుకున్నారని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును ప్రసన్నం చేసుకునేందుకు మైనారిటీ సంస్థలకు సంబంధించిన చట్టాన్ని రాత్రికి రాత్రే మార్చేసిందని మండిపడ్డారు గతంలో ఈ విద్యాసంస్థల్లో అడ్మిషన్ సమయంలో ఎస్సీ/ఎస్టీ/ఓబీసీలకు పూర్తి రిజర్వేషన్లు ఉండేవని తెలిపారు. RJDకాంగ్రెస్ కారణంగా, నేడు ఎస్సీఎస్టీఓబీసీలకు మైనారిటీ సంస్థలలో 1% రిజర్వేషన్ కూడా లభించలేదు. అంటే లక్షలాది మంది ఎస్సీఎస్టీఓబీసీ యువత విద్యావకాశాలను భారత కూటమి లాక్కుందన్నారు.

## చేతకాని ప్రభుత్వం ఇది

కేసీఆర్ ఉద్యోగాలే ఇవ్వలేదంటూ కొంతమంది మాట్లాడుతుంటారు. వాళ్లు అర్థం చేసుకోవాలె. టీఎస్పీఎస్సీ ద్వారా 60,918 ఉద్యోగాలకు అనుమతులిస్తే...54,015 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చాం. 35,250 ఉద్యోగాలు భర్తీ చేశాం.18,765 ఉద్యోగాలు ప్రక్రియలో ఉన్నాయి. పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 50,425 ఉద్యోగాలకు అనుమతులిస్తే... 48, 247 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. 47,068 ఉద్యోగాలు భర్తీ చేశాం. 1179 భర్తీ దశలో ఉన్నాయి. గురుకుల రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 17,631 పోస్టులకు అనుమతులిస్తే... 12, 904 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. 3,694 భర్తీ చేశాం. 9210 భర్తీ దశలో ఉన్నాయి. డీఎస్సీ ద్వారా 34,100 పోస్టులకు అనుమతులిస్తే...28,534 పోస్టులకు అనుమతులిచ్చాం. 22, 892 పోస్టులు భర్తీచేశాం. 5,642 పోస్టులు భర్తీదశలో ఉన్నాయి. మెడికల్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 14,283 ఉద్యోగాలకు అనుమతులిస్తే... 9,684 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. 2,047 భర్తీ చేశాం. 7,637 భర్తీ దశలో ఉన్నాయి. యూనివర్సిటీ కామన్ బోర్డు పెట్టాం. కానీ బిల్లును గవర్నర్ గారు అడ్డుకున్నారు. లేదంటే 105 పోస్టులు భర్తీఅయ్యేవి. ఇతర సంస్థలన్నీ కలుపుకుంటే 54,846 ఉద్యోగాలు. అందులో 49,341 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. భర్తీ చేసినవి 49,132. భర్తీ దశలో 219 ఉద్యోగాలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి...30వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు ఊదరగొడుతున్నాడు. వాళ్ల కాంగ్రెస్ నాయకులు కూడా అవే అబద్ధాలను సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు. 30 వేల ఉద్యోగాలు ఇస్తే ఎప్పుడు నోటిఫికేషన్, ఎప్పుడు రాత పరీక్ష జరిపారో తారీఖులు చెప్పాలె. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. రేవంత్ రెడ్డి దుర్మార్గాలను బట్టబయటలు చేసే వివరాలను నేను చెబుతాను. మేం పరిపాలన అనుమతులు ఇచ్చిన ఉద్యోగాలు 2,32,000 ఉద్యోగాలు. కాంగ్రెస్ ప్రభుత్వం 2004 నుంచి 2014 వరకు ఏడాదికి వెయ్యి ఉద్యోగాలు మాత్రమే ఇచ్చింది. కానీ కేసీఆర్ మాత్రం ఏడాదికి 19 వేల ఉద్యోగాలు ఇచ్చారు. స్థానిక యువతకే 95 శాతం ఉద్యోగాలు వచ్చేలా రిజర్వేషన్ తీసుకొచ్చి...ఇంత పెద్ద ఎత్తున రిక్రూట్ మెంట్ చేశారు. కాంగ్రెస్ కన్నా 19 రెట్లు ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ మేము ఈ విషయాలను చెప్పుకోలేకపోయాం. కొత్త రాష్ట్రమైనప్పటికీ...పెట్టుబడులు తరలిపోతాయని అనుమానాలు ఉన్నప్పటికీ ఎన్నో సంస్థలను తీసుకొచ్చాం. టీఎస్ఐపాస్ ద్వారా 24 వేల పరిశ్రమలకు అనుమతులు ఇచ్చాం. 4 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. పరిశ్రమలు రావటం కారణంగా ప్రైవేట్ సెక్టార్ లో 24 లక్షల ఉద్యోగాలు యువతకు వచ్చాయి. గవర్నమెంట్ సెక్టార్ లో 2 లక్షల 36 వేల ఉద్యోగాలు. ప్రైవేట్ సెక్టార్ 24 లక్షల ఉద్యోగాలు. పదేళ్లలో మొత్తం 26 లక్షల 30 వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చాం. ఇంతకంటే ఎక్కువ రిక్రూట్ మెంట్ చేసిన గవర్నమెంట్ పదేళ్లలో ఏదైనా ఉందా? మా కన్నా ఎక్కువ ఉద్యోగాలు ఏ రాష్ట్రంలోనైనా ఇచ్చినట్లు చూపిస్తే తెల్లారే సరికి నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారు.

రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క కొత్త నోటిఫికేషన్ ఇయ్యలేదు. జాబ్ క్యాలెండర్ అన్నారు. దాని అతీగతి లేదు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు నిండు అసెంబ్లీలో మేము నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పలేదంటూ మాట మార్చారు. స్వయంగా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ నోటి నుంచి నిరుద్యోగ భృతి అనే మాట చెప్పించారు. కానీ ఆ తర్వాత మాట మార్చారు. ఎంట్రన్స్ ఎగ్జామ్స్ ఫ్రీ అన్నారు. అప్పుడు టెట్ ఫీజు రూ. 4 వందలు ఉంటేనే లొల్లి చేశారు. ఇప్పుడు రూ. 2 వేలు చేశారు. కష్టపడి ప్రైవేట్ సెక్టార్ లో పరిశ్రమలు తెస్తే వాటికి కూడా ఈ సీఎం పాతర వేస్తుంటే బాధనిపిస్తోంది. ఫార్మాసిటీ ఏర్పాటు చేసి 5 లక్షల ఉద్యోగాలు వచ్చేలా చేస్తే దాన్ని రద్దు చేశాడు. దాన్ని రియల్ ఎస్టేట్ చేస్తాడంట. పరిశ్రమలు రాకుండా ఎక్కడి నుంచి రియల్ ఎస్టేట్ బూమ్ ఉంటుంది. భట్టి ట్యాక్స్, రేవంత్ ట్యాక్స్, ఉత్తమ్ ట్యాక్స్ ఇలా రాష్ట్రంలో బ్రూ (BRU) ట్యాక్స్ మొదలైంది. ఎవరి దుకాణం వాళ్లదే. బిల్డర్ల మీద కూడా ట్యాక్స్ వేస్తూ వారి నుంచి కూడా దోచుకుంటున్నారు. రక్తం రుచి మరిగిన పులులు వీళ్లు. పదేళ్లు అధికారంలో లేరు. 3 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు వాళ్లు సిద్ధమయ్యారు. దాదాపు 15 వేల ఉద్యోగాలు వచ్చేవి. 2014 లో మా ప్రభుత్వం 53 వేల కోట్ల ఐటీ ఎగుమతులు ఉంటే 2023 డిసెంబర్ నాటికి 2 లక్షల 40 వేల కోట్లకు ఐటీ ఎగుమతులు చేరాయి. 2023 మే నాటికే ఐటీ 3 లక్షల 50 వేల ఐటీ ఉద్యోగాలుంటే 2023 మే నాటికి 9 లక్షల 8 వందల ఉద్యోగుల వచ్చాయి. ఈ వివరాలన్నీ మీరు అర్థం చేసుకొని పది మందికి చెబితినే అందరికీ అర్థమవుతుంది. ఒక ఎదుగుతున్న రాష్ట్రానికి మేలు చేయాలి. అంతేకానీ నష్టం చేయకూడదు. ఎన్నికల్లో గెలుపు కోసం ఏది పడితే అది చెబుతాం, చేస్తామంటే తెలంగాణ నష్టపోతుందని అన్నారు. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మూర్ఖుడు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి కాదు. జోకర్ గా మారిపోయారు. ఎవరైనా మంత్రి నోటి నుంచి కరెంట్ పోతే ఎట్ల అనే మాట వస్తదా? కరెంట్ పోతే జనరేటర్ ఉండదా? అంటే ప్రభుత్వాన్ని నడపటం చేతకాని సన్నాసులు వీళ్లు. ఉద్యోగాలు ఇచ్చాం. ప్రభుత్వ ఉద్యోగులకు అత్యధిక జీతాలు కూడా ఇచ్చాం. కానీ నాతో సహా మా పార్టీ నాయకత్వం ఆయా వర్గాలకు వాటిని వివరించలేకపోయాం. నిజం గడప దాటేలోపే..అబద్ధం ఊరంతా తిరుగొస్తదన్నట్లు. సోషల్ మీడియాలో చేసిన అబద్ధపు ప్రచారాలను యూత్ నమ్మారు. ఉస్మానియా విద్యార్థులను బీరు, బిర్యానీకి ఆశపడే అడ్డా కూలీలంటూ అవమానించింది రేవంత్ రెడ్డి. ఆ విషయాన్ని విద్యార్థులు మరిచిపోతారా? నిజాలన్ని నిలకడగా మీద తెలుస్తాయి. పదేళ్లు మేము నడిపిన సంస్థలను ఇప్పటికీ ఎందుకు నడపలేకపోతున్నారు. కరెంట్ ఇచ్చుడు చేతకాక సన్నాసి మాటలు మాట్లాడుతున్నారు. యాదాద్రి ప్లాంట్లతో కలిసి 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి ఈ సన్నాసులకు అప్పగించాం. కేసీఆర్ ఉన్నప్పుడు ఎలా కరెంట్ ఇవ్వగలిగారు. వీళ్లకు ఎందుకు చేతనైతలేదు. మేడిగడ్డ విషయంలో కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు చేశారు. కాఫర్ డ్యామ్ కట్టాలని కేసీఆర్ చెప్పిందే చేస్తున్నారు. 5 నెలలు ఆగి, ఆగి ఇప్పుడు కడుతున్నారు. మా మీద కోపం ఉంటే మాతో చూసుకోండి కానీ రైతులను ఇబ్బంది పెట్టకండి అని చెప్పాం. చివరికి నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ చెప్పిందంటూ ఇప్పుడు కాఫర్ డ్యాం కడతారంటా. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు ఉంది రేవంత్ రెడ్డి తీరు. సన్నాసి, చేతకాని ప్రభుత్వం ఇదని అన్నారు.

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

కేటీఆర్ ఆవేశంగా స్పందిస్తున్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదవుతున్న కేసులు అత్యధిక ఫేక్ పోస్టుల కారణంగానే. ఆ వీడియో సోర్స్ చూస్తే ఏడేళ్ల కిందటిదని తేలింది. దీంతో ఉస్మానియా అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలువురు బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి. తాజాగా ఆర్టీసీ లోగో విషయంలోనూ అదే చేశారు. అధికారికం కాని లోగోను క్రియేట్ చేయడమే కాకుండా ...తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టేలా.. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేయాలన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు పోస్టులు వైరల్ చేశారు. నిజానికి పేరు మార్చే కానీ లోగో ఇంకా ఫైనల్ చేయలేదని ఆర్టీసీ ఎండీ ప్రకటించాల్సి వచ్చింది. ఈ విషయంలోనూ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇవి గత రెండు, మూడు రోజుల్లో జరిగినవి. గతంలో ఉస్మానియా యూనివర్శిటీ ఫేక్ సర్క్యులర్ కేసులో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ జైలుకు కూడా వెళ్లారు. ప్రతీ అంశాన్ని ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి ముడిపెట్టి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎక్కువగా ఉంది. పవర్ చేతిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వాటిని సహిస్తే.. ఇంకా ఎక్కువగా బట్ట కాల్చి మీద వేస్తారని కేసులు పెట్టుకుంటూ పోతోంది.

గతంలో మీరు చేయలేదా అని ప్రశ్నిస్తున్నారు. రేవంత్ ఒక సిగ్గులేని అబద్ధాన్ని క్రియేట్ చేశారు. నా బంధువుకు రూ.10 వేల కోట్ల కొవిడ్ డ్రగ్ కాంట్రాక్టు ప్రభుత్వం నుంచి వచ్చిందని ప్రచారం చేశారు. ఇదే సేమ్ జోకర్ మరో ఫేక్ కథనం క్రియేట్ చేశారు. తెలంగాణ సచివాలయం కింద ఉన్న నిజాం నిధులను కాజేయడం కోసం ఆ భవనాల్ని కూల్చేస్తున్నామని ప్రచారం చేశారు. రేవంత్ రెడ్డి కేంద్ర హోం మంత్రి ఫేక్ వీడియోని వైరల్ చేశారు. ఒక ముఖ్యమంత్రిగా ఉండి ఉస్మానియా యూనివర్సిటీ ఇచ్చిందంటూ ఒక ఫేక్ సర్క్యులర్ ను పోస్ట్ చేశారు. ఇలాంటి నకిలీ వార్తల్ని ప్రచారం చేసే వ్యక్తిని ఎందుకు జైల్లో పెట్టరు అని సోషల్ మీడియాలో ప్రశ్నించారు. ఇప్పుడు ప్రభుత్వంపై పోరాటం పేరుతో ఫేక్ ప్రచారంతో విరుచుకుపడితే క్యాడర్ కేసుల్లో ఇరుక్కోవడం తప్ప పెద్దగా ప్రయోజనం ఉందన్న అభిప్రాయం ఉంది. ప్రతిపక్ష పార్టీగా నిజమైన ప్రజా సమస్యలపై దృష్టిసారిస్తారా.. లేకపోతే ఇలా ఫేక్ న్యూస్ తో రాజకీయం చేస్తారా అన్నదానిపైనే ఆ పార్టీ గమనం ఆధారపడి ఉంటుందని రాజకీయవర్గాలు చెబుతున్నాయి.

## సాఫ్ట్‌వేర్ వివాహిత మర్డర్ కేసు

పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసిన సాఫ్ట్‌వేర్ వివాహిత హత్య కేసు. అయితే పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.హైదరాబాద్ మహానగరం శివారు బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసిన హత్య కేసులో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన మధులతకు అదే జిల్లాకు చెందిన నాగేంద్ర భరద్వాజ్‌తో 2020లో వివాహం జరిగింది. వారికి ఏడాదిన్నర కుమారుడు ఉన్నాడు. మీరు బాచుపల్లిలోని సాయిల్ అనురాగ్ కాలనీలో ఎమ్మెస్సార్ ప్లాజాలో నివాసం ఉంటున్నారు. దంపతులిద్దరూ కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు.అయితే పెళ్లయిన మొదటి రోజు నుండి మొదలైన చిత్రహింసలు ఆమె మరణం దాకా కొనసాగినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. కనీసం కుమారుడు పుట్టినా, చూడడానికి కూడా వెళ్లలేదట. ఆ తర్వాత పెద్దల సమక్షంలో ఎన్నిసార్లు మాట్లాడించిన నాగేంద్ర తీరు మాత్రం మారలేదు. ఇక మే నెల 4వ తేదీన మధులతను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేసి బాచుపల్లి పోలీసులకు దొరికిపోయాడు.

## జూన్ లో పదవుల జాతర

సమీపిస్తుండటంతో ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు పదవుల కోసం తమ ప్రయత్నాలు మొదలు పెట్టారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి 5 నెలలు దాటినా, పార్టీలోని చాలా మంది నేతలకు నామినేటెడ్ పదవులు ఇంకా దక్కలేదు. లోక్ సభ ఎన్నికల ఫలితాల ఆధారంగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని రేవంత్ వ్యూహం. ఈ విషయంపై ఇప్పటికే అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారంతెలంగాణలో వరుసగా ఎన్నికల సందడి నెలకొంది. ఇప్పటికే లోక్ సభ ఎన్నికలు పూర్తి కాగా 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. జూన్ నెలాఖరుకు పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే ఆ దిశగా కసరత్తు మొదలయింది. అదే జూన్ నెలాఖరులోగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలనే యోచనలో ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ కేబినెట్‌లో సీఎంతో సహా 12 మంది మంత్రులున్నారు. మంత్రులుగా ఎవరిని తీసుకోవాలనే దానిపై రేవంత్‌కు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నికల కోడ్, ఆ తర్వాత ఊపిరి సలపనంతగా లోక్ సభ ఎన్నికల ప్రచారం, స్టార్ క్యాంపెయినర్‌గా పొరుగు రాష్ట్రాలకు వెళ్లి కాంగ్రెస్ తరపున ప్రచారం, ఇలా ఇన్నాళ్లూ బిజీబిజీగా ఉన్న రేవంత్, మంత్రివర్గ విస్తరణను వాయిదా వేస్తూ వచ్చారు. జూన్ 4న లోక్ సభ ఎన్నికల ఫలితాలు ఉండనున్నాయి. ఈ ఎన్నికలలో ఏఏ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఎలా పనిచేశారు. పార్టీ విజయానికి ఎలా తోడ్పడ్డారు అనే అంశాలను పరిశీలించి బాగా కష్టపడ్డ వారికే మంత్రి పదవులు ఉంటాయని భావిస్తున్నారు. కొత్తగా మంత్రి వర్గంలో అవకాశం కోసం ఎదురుచూస్తున్నవారిలో నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల వారికి ముందుగా ఛాన్స్ ఉంటుందంటున్నారు. అలాగే, రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ప్రస్తుత కేబినెట్‌లో ఖమ్మం నుంచి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. నల్గొండ నుంచి ఉత్తమ్ కుమార్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వరంగల్ నుంచి కొండా సురేఖ, సీతక్క, కరీంనగర్ నుంచి పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఉన్నారు. ఇక హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేలు ఎవరూ లేరు. బీఆర్ఎస్ నుంచి ఎవరైనా కాంగ్రెస్‌లోకి వలస వస్తే వారికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. రైతు రుణమాఫీ పూర్తి చేసి.. కొత్త కేబినెట్, నామినేటెడ్ పదవుల ద్వారా పూర్తి సానుకూల వాతావరణం ఏర్పడుతుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే రైతు రుణమాఫీ పైన బ్యాంకర్లతో ప్రభుత్వం చర్చలు చేస్తోంది. దీంతో, జూన్ ద్వితీయార్థంలో రాష్ట్రంలో మరోసారి రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకొనే అవకాశం కనిపిస్తోంది.

# పోలింగ్ రోజు అనుకోని ఇబ్బందులు ఎదురైతే..



✍ జయభేరి, దేవరకొండ :

ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఉపఎన్నికలు ఈనెల 27న జరుగుతున్నాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, దేవరకొండ ఆర్డీవో శ్రీ రాములు అన్నారు. ఈ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలియజేసినారు నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 11,626 పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 15 పోలింగ్ కేంద్రాలను అధికారులు పూర్తి ఏర్పాటు చేశారని, నియోజకవర్గంలో మొత్తం ఓటు హక్కు కలిగిన పట్టభద్రులలో పురుషులు 8063 మంది కాగా, మహిళలు 3563 మంది ఉన్నారని తెలిపారు. మే 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, జూన్ 5వ తేదీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని అన్నారు. దేవరకొండ టౌన్, మండలం కలిపి ప్రభుత్వ బాలిక పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలతో ఈ నాలుగు పోలింగ్ కేంద్రాలలో 3179 పట్టబద్రుల ఓటర్లు ఉన్నారని తెలిపారు. గుండ్లపల్లి(డిండి), చింతపల్లి, గుర్రంపోడులలో రెండేసి పోలింగ్ బూతులను ఏర్పాటు చేశామని, కొండమల్లెపల్లి, నేరేడుగోమ్ము, చందంపేట, పీఏ పల్లి గుడిపల్లి లలో ఒక్కొక్క పోలింగ్ బూతులకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేసామని అన్నారు.

**అధికారులకు సలహాలు సూచనలు**

గతంలో పలుమార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ, ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఒకవేళ పోలింగ్ రోజు అనుకోని ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.

**ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనలు**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శాసనమండలి ఉప ఎన్నిక సందర్భంగా పోలింగ్ ముగిసే సమయామైనా 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటల ఆధారంగా చేసుకుని 48 గంటల ముందు నుండి అనగా ఈనెల 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి ఎలాంటి ప్రచారం చేయవద్దని ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని, అన్నారు. ఎన్నికలకు సంబంధించిన విషయాలను టీవీలు లేదా ఇతర మాధ్యమాల్లో ప్రదర్శించకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రచారం చేసినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టరీత్యా శిక్షార్హులు అవుతారని వెల్లడించారు.



## ప్రమాద భీమా చెక్కు అందజేత

✍ జయభేరి, కాప్రా :

మల్లాపూర్ డివిజన్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కిమిడి కుమార స్వామి (BC కురుమ సామాజిక వర్గం) కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది. అతనికి బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ వుండడంతో 2 లక్షల చెక్కు రావడం జరిగింది. ఈ చెక్కును శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా వుంటుంది అని తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, ఎవరికి ఎలాంటి కష్టం వచ్చిన తను ముందు వుంటానని ఆయన తెలిపారు.

## కమాన్ నిర్మాణానికి ఎమ్మెల్యే చేయూత



✍ జయభేరి, కాప్రా :

చర్లపల్లి డివిజన్ పెద్ద చర్లపల్లి లో గ్రామస్థుల కోరిక మేరకు కమాన్ నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు. పారిశ్రామిక వాడ కావడంతో అనునిత్యం రద్దీతో స్కూల్ కి వెళ్లే విద్యార్థులు, కార్మికులు నిత్యం జన సంచారం ఉండే ప్రాంతం పెద్ద చర్లపల్లి లో ప్రమాదాలు సంబంధించిన గ్రామస్తులందరూ కమాన్ కావాలని అడగడంతో వారి కోరిక మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి చేయూత నివ్వడం జరిగిందీ. అడిగిన వెంటనే కాదనకుండా కమాన్ ఏర్పాటుకు సహకరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాం

- శామీర్ పేట మండల వ్యవసాయ అధికారి డాక్టర్ రమేష్
- సబ్సిడీ పై రైతులకు విత్తనాలు అందిస్తున్నాం

✍ జయభేరి, మే 25:-

ప్రస్తుత సీజన్ లో రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని శామీర్ పేట మండల వ్యవసాయాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. శనివారం ఆయన మీడీయాతో మాట్లాడారు. పచ్చిరొట్టె విత్తనాలైన జనుము, జీలుగా విత్తనాలపై 60 శాతం సబ్సిడి ఉంటుందని తెలిపారు. శామీర్ పేట సోసైటి కార్యాలయంలో ఈ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కాగా విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకవచ్చి విత్తనాలను తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. జనుము 40 కిలోల బస్తా పూర్తిధర రూ. 3620 కాగా సబ్సిడి రూ. 2172 పోను రూ. 1448 రైతు ధర, జీలుగా 30 కిలోల పూర్తిధర రూ.2790 సబ్సిడి రూ. 1674 కాగా రైతుకు ఇచ్చే ధర రూ. 1116 ఉందని తెలిపారు. పచ్చిరొట్టె విత్తనాలు వేసిన తర్వాత 45 రోజులకు భూమిని కలియదున్నడం వలన భూసారం పెరిగి అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రశ్నించే గొంతుకకు పట్టం కడదాం

- జరుపుల లోక్య నాయక్



✍ జయభేరి, చందంపేట :

నీతి నిజాయితీకి, ధర్మరక్ష పరిరక్షణకు అనుగుణంగా పనిచేస్తున్న BRS పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చందంపేట మండల ఎమ్మెల్సీ ఇన్చార్జి జరుపుల లోక్య నాయక్ అన్నారు. నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎన్నిక సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, డాక్టర్లు, అడ్వకేట్లు, మేధావులు, నిరుద్యోగ పట్టబద్రుల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుక కోసం సరైన ప్రత్యామ్నాయం కోసం ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. మీ అమూల్యమైన ఓటు వేసి శాసనమండలికి పంపాలని అన్నారు.

## బీఆర్ఎస్ దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలి

- ఓటమిని జీర్ణించుకోలేకనే అసత్యాలు ప్రచారం చేస్తున్నారు



✍ జయభేరి, మేడిపల్లి :

మేడిపల్లి పీఎస్ లో తీన్మార్ మల్లన్న ఫిర్యాదు పట్టభద్రుల ఎన్నికలలో ఓటమిని జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు తనపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పట్టభద్రుల శాసన మండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం నాడు మేడిపల్లి పీఎస్ లో తనపై అసత్యాలు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ఓటమి తప్పదని గ్రహించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీ రామారావు, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పీఏ తో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన మనో ధైర్యాన్ని దెబ్బ తీయడం ద్వారా తనను ఎదుర్కొలేరని బీఆర్ఎస్ పార్టీ నేతలకు హెచ్చరిక జారీచేశారు. కేటీ రామారావు నీతి మాలిన చర్యలను మాను కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు, అంజన్న, రంగయ్య, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకె పట్టం కట్టిన ప్రైవేట్ పంతులు



✍ జయభేరి, దేవరకొండ :

పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు శనివారం బంజారా భవన్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టం కడతానన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల, కళాశాల ఉద్యోగుల సమస్యలు కాంగ్రెస్ పార్టీతోనే పరిష్కారం అవుతాయని, ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పట్టు వదలని విక్రమార్కుడు తీర్మానం మల్లన్న అని అన్నారు. నియోజకవర్గ పట్టబద్రులు అందరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీర్మాన బండన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు యూనుస్, పట్టణ మాజీ సర్పంచ్ పూన్న వెంకటేశ్వర్లు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్, రుక్మారెడ్డి, పాపా నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ జరగాలి

- శామీర్ పేట్ మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్ యాదగిరి రెడ్డి



✍ జయభేరి, మే 25:

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శామీర్ పేట్ మండల తహసీల్దార్ యాదగిరి రెడ్డి సూచించారు. మండలంలోని అలియాబాద్, శామీర్ పేట్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. కోనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి ధాన్యం ఎంతవరకు వచ్చింది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆయా కొనుగోలు కేంద్రాల్లో రికార్డులను ఆయన పరిశీలించారు. రైతులు పండించిన పంటలను త్వరితగతిన కొనుగోలు చేయాలని సూచించారు. ఇక రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులు దాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చిన దాన్యాన్ని వెంట వెంటనే తూకం వేయాలని, ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాన్యం సేకరణ జరగాలని సూచించారు. తాలు పొట్టు విషయంలో ప్రభుత్వ నిబంధలన మేరకు దాన్యం తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట రైతుబంధు సమితి అధ్యక్షుడు కమఠం కృష్ణారెడ్డి, ఆర్ ఐ కుమార్, సల్ల హరికృష్ణ, డైరక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఎంపి బండి సంజయ్ ని కలిసిన బిజెపి సీనియర్ నాయకుడు లక్ష్మయ్య గౌడ్



✍ జయభేరి, కోదాడ, మే 25:

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ను సూర్యాపేట జిల్లా బిజెపి సీనియర్ నాయకుడు కుక్కడపు లక్ష్మయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సూర్యాపేట జిల్లా బిజెపి ఇంచార్జ్ సంకినేని వెంకటేశ్వర్ రావుతో పాటు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల నేపథ్యంలో బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూర్యాపేట జిల్లా బిజెపి నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి మద్దతు



✍ జయభేరి, మేడిపల్లి :

తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూర్ మండల కేంద్రం లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి మద్దతుగా మండల కేంద్రం, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామ శాఖ అధ్యక్షుల సమక్షంలో ప్రచారం చేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, అడ్డగూడూర్ మండల అధ్యక్షులు లింగయ్య. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్నని భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సురేందర్ రెడ్డి, రమేష్, నగేష్, మజర్, నాగరాజు, వంగూరి పరమేష్, సోమయ్య, రంగన్న గౌడ్, శ్రీకాంత్, పఠాన్, మహేష్, నరేష్, సాయి రెడ్డి, రాజు, ప్రేమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# కొత్త ప్యాకేజీలతో తెలంగాణ టూరిజం

**జయభేరి, హైదరాబాద్, మే 25:**

తెలంగాణ టూరిజం నుంచి మరో ప్యాకేజీ వచ్చేసింది..! హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రముఖ ప్యాలెస్ లను చూసేందుకు ఈ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. https://tourism.telangana.gov.in/ వెబ్ సైట్ లోకి వెళ్లి ఈ ట్రిప్ ను బుకింగ్ చేసుకోవచ్చు.


**నిజాం ప్యాలెస్ టూర్ ప్యాకేజీ వివరాలు :**

**ఈ ప్యాకేజీ ప్రతి రోజూ అందుబాటులో ఉంటుంది.**
12.00 pm.. బేగంపేట్ లోని టూరిజం ప్లాజా నుంచి బస్సు బయల్దేరుతుంది.
12.15 pm .. తాజ్ కృష్ణకు చేరుకుంటుంది.
12.45 pm ట్యాంక్ బండ్ కు చేరుకుంటారు.
ముందుగా చౌహముల్లా ప్యాలెస్ అందాలను వీక్షిస్తారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్ ను సందర్శిస్తారు. 7వ నిజాం ఫలక్‌నుమా ప్యాలెస్‌ను 'రాయల్ గెస్ట్ హౌస్'గా వినియోగించుకున్నారు
**ఈ ప్యాకేజీ ధరలు చూస్తే పెద్దలకు రూ. 2400గా నిర్ణయించారు.**
**చిన్నారులకు రూ. 1920గా టికెట్ ధర ఉంది.**
ఏసీ బస్సులో జర్నీ ఉంటుంది.

**తెలంగాణ టూరిజం అరకు టూర్ ప్యాకేజీ**

మరోవైపు అతి తక్కువ ధరలోనే అరకును చూసేందుకు టూర్ ప్యాకేజీని ప్రకటించింది తెలంగాణ టూరిజం. రోడ్డు మార్గం ద్వారా... ఈ ప్యాకేజీని హైదరాబాద్ నుంచి ఆపరేట్ చేస్తుంది. కేవలం రూ.6999తో ఈ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది.ప్రతి బుధవారం తేదీల్లో ఈ ప్యాకేజీని ఆపరేట్ చేస్తారు.
**అరకుకు టూరిజం ప్యాకేజీని ప్రకటించింది తెలంగాణ టూరిజం**
Araku Tour Telangana Tourism పేరుతో ఆపరేట్ చేస్తుంది.
ప్రతి బుధవారం తేదీల్లో ఈ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది. 4 రోజులు ఉంటుంది.
**చూసే ప్రాంతాలు :** అన్నవరం, సింహాచలం, వైజాగ్, ఆర్కే బీచ్, కైలాసగిరి, అరకులోని బొర్రా గుహలు, అనంతగిరి, బుధవారం సాయంత్రం హైదరాబాద్ లోని పర్యాటక భవన్ నుంచి జర్నీ స్టార్ట్ అవుతుంది.
రెండో రోజు ఉదయం 6 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. హోటల్ లోకి చెకిన్ అవుతారు. సింహాచలం, కైలాసగిరి,ను చూస్తారు. అంతేకాకుండా... సబ్ మైరైన్ మ్యూజియంను సందర్శిస్తారు.సాయంత్రం వైజాగ్ బీచ్ ను చూస్తారు. రాత్రి వైజాగ్ లోనే బస చేస్తారు.
ఉదయం 6 గంటలకు అరకు చేరుకుంటారు. ఈ జర్నీ చాలా బాగుంటుంది. అరకులో ఉంటే ట్రైబల్ మ్యూజియం, అనంతగిరి, కాఫీ ప్లానిటేషన్, బొర్రా గుహలు, ధింసా థ్యాన్స్ ను చూస్తారు. రాత్రి అరకులోనే ఉంటారు.
నాల్గో రోజు అన్నవరం చేరుకుంటారు. దర్శనం తర్వాత హైదరాబాద్ రిటర్న్ జర్నీ ఉంటుంది.
ఐదో రోజు ఉదయం 7 గంటల వరకు హైదరాబాద్ చేరుకోవటంతో టూర్ ప్యాకేజీ ముగుస్తుంది.
నాన్ ఏసీ బస్సులో జర్నీ ఉంటుంది.
**టికెట్ ధరలు చూస్తే... పెద్దవారికి రూ. 6,999గా ఉంది.**
**పిల్లలకు 5.599గా నిర్ణయించారు.**
ఇక దక్షిణ తెలంగాణలోని అలంపూర్ లోని జోగులాంబ అమ్మవారి ఆలయంతో పాటు బీచ్ పల్లిలోని ఆంజనేయస్వామి ఆలయానికి దర్శించుకునేందుకు తెలంగాణ టూరిజం ప్యాకేజీని ప్రకటించింది. హైదరాబాద్ నుంచి ఈ ప్యాకేజీని ఆపరేట్ చేస్తోంది. శని, ఆదివారం తేదీల్లో ఈ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది. https://tourism.telangana.gov.in/ వెబ్ సైట్ లోకి వెళ్లి ఈ ట్రిప్ ను బుకింగ్ చేసుకోవచ్చు.

# ఫోన్ కాల్స్ తో వేధిస్తున్నారు



**జయభేరి, వరంగల్, మే 25:**

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరుగుతున్న ఆ మూడు ఉమ్మడి జిల్లాల్లో ఫోన్ కాల్స్ అంటేనే ఓటర్లు హడలిపోతున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు చేస్తున్న ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. వినూత్న రీతిలో అభ్యర్థులు నేరుగా ఓటర్లకు ఫోన్లు చేస్తున్నారు. ఫోన్ మోగిందంటే చాలు, భయపడే పరిస్థితి ఏర్పడింది.వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరుకుంది. దీంతో ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అన్ని పార్టీల్లోని రాష్ట్ర స్థాయి నేతలంతా ఉమ్మడి జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అభ్యర్థుల ప్రచార శైలితో పట్టభద్రులు హడలిపోతున్నారు. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్, ఈసారి ఎలాగైనా పాగా వేయాలని కాంగ్రెస్ పట్టుదలతో వ్యవహరిస్తోంది. ఈ ఎన్నికల్లోనూ బలమైన ఓట్లు సాధించాలని బిజెపి భావిస్తోంది.వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో 4.61 లక్షల మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. అభ్యర్థులు.. వీరి ఫోన్ నంబర్లను సేకరించి పట్టభద్రులకు కాల్స్ చేస్తున్నారు అభ్యర్థులు. ప్రచార గడువు చివరి దశకు చేరుకోవడంతో తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ఓటర్లను చేరుకునేలా వివిధ పార్టీల అభ్యర్థులు ప్లాన్ చేస్తున్నారు. నేరుగా ఓటర్లకు ఫోన్లు చేయిస్తున్నారు. అభ్యర్థులు రోజులో ఒకటి కాదు రెండు కాదు దాదాపు పది నుంచి 12 ఫోన్ కాల్స్ వస్తుండటంతో ఫోన్ మోగిందంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. హలో.. నేను మీ పట్టభద్రుల ఉప ఎన్నిక అభ్యర్థిని.. అంటూ ఎన్నికల ప్రచారంతో ఫోన్స్ లో పట్టభద్రులను ఊదరగొడుతున్నారు.సాధారణ ప్రచారంలో భాగంగా అభ్యర్థులు పట్టభద్రులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. బయట హంగామా ప్రచారాలు లేకున్నా సెల్‌ఫోన్లతో అభ్యర్థులు హోరెత్తిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా కొందరు రికార్డింగ్ కాల్స్ చేస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువమంది ఓటర్లను కలిసేందుకు అభ్యర్థులు ఈ తరహ ఫోన్ కాల్స్ చేస్తున్నారు. ఒక్కో అభ్యర్థి మూడు, నాలుగు రకాలుగా ప్రచార కాల్స్ చేస్తున్నారు. తమ పనుల్లో నిమగ్నమైన సమయాల్లో ఈ ఫోన్ కాల్స్ ఓటర్లను విసిగిస్తున్నాయి. కొన్ని కాల్స్ నిమిషం నిడివి ఉన్నవి కాగా, మారికొన్ని 3040 సెకండ్ల నిడివి గల రికార్డెడ్ కాల్స్ చేస్తున్నారు.ఇక కొందరు అభ్యర్థులైతే నేరుగా కాన్ఫరెన్స్ కాల్స్ ఓటు వేయాలంటే అభ్యర్థిస్తున్నారు. కొందరు అభ్యర్థులు తమను తాము పరిచయం చేసుకుంటూ ఇతర పార్టీలను విమర్శిస్తూ 34 నిమిషాల రికార్డెడ్ కాల్స్ కూడా వస్తున్నాయి. అభ్యర్థులు నేరుగా తమ గొంతుతో రికార్డు చేసి ఫోన్లు చేస్తున్నారు. మరికొందరు రాష్ట్రస్థాయిలో కేంద్ర మంత్రులు, రాష్ట మాజీ మంత్రులు, సెలబ్రెటీలతోనూ తమకు ఓటు వేయాలని చెప్పించుకునే వీడియోలు వాట్సప్‌లో చక్కర్లు కొడుతున్నాయి.మొత్తం మీద ఈ ఫోన్ కాల్స్‌తో విసిగిపోతున్న పట్టభద్రులు.. పోలింగ్ జరిగే 27వ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు.

# మీ భోజన పళ్ళెం, టీ కప్పులు, ట్రేలు, టేబుల్‌వేర్ కథలను చెప్పగలవు

- ఆహారం తినడానికి లేదా అందించడానికి ఉపయోగించే కత్తులు, ఫోర్కులు, స్పూన్లు...
- ఒక జంట సహ-స్థాపన చేసిన సిటీ స్టార్టప్ ప్రత్యేకమైన టేబుల్‌వేర్‌లతో కూడిన ఓకే స్టోరు నగరంలో..
- క్రాకరీ, కట్లరి ప్రాచీన భారతీయ కథలను చెబుతున్నాయి. అంటే కాకుండా తెరమరుగైన ప్రాచీన కళలతో కూడిన టేబుల్వేర్ ఇప్పుడు అందరిని ఆకృషిస్తుంది. అవి భారతీయ వివాహ వ్యవస్థకు సంబందించిన చిత్రాలతో భారతదేశ గత వైభవం గురించి కథలు చెబుతున్నాయి.

**జయభేరి, హైదరాబాద్, మే 25 :**



క్రాకరీ, కట్లరి ప్రాచీన భారతీయ కథలను చెబుతున్నాయి. అంటే కాకుండా తెరమరుగైన ప్రాచీన కళలతో కూడిన టేబుల్వేర్ ఇప్పుడు అందరిని ఆకృషిస్తుంది. అవి భారతీయ వివాహ వ్యవస్థకు సంబందించిన చిత్రాలతో భారతదేశ గత వైభవం గురించి కథలు చెబుతున్నాయి.
అమూల్యం హైదరాబాద్, హైదరాబాద్‌లోని తమ తొలి ఫ్లాగ్‌షిప్ స్టోర్ ద్వారా ప్రత్యేకమైన వివాహ బహుమతులు, టేబుల్‌వేర్‌లను అందించడానికి ఒక జంట సహస్థాపించిన స్టార్టప్. ఈ స్టోర్‌ను హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, సామాజిక, పరోపకారి పింకీ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. అధికారికంగా ప్రారంభించబడక ముందే, స్టోర్ ఇప్పటికే నగరంలో వివాహ బహుమతి ప్రదాతగా మారింది.
ఇది మొత్తం భారతీయ బ్రాండ్ స్టోర్. దిగుమతి చేసుకున్న వస్తువులు లేవు. అవన్నీ భారతదేశంలోని కొద్ది సంఖ్యలో ఉన్న కళాకారులచే ప్రత్యేకమైన అద్దకం కళ, క్రాఫ్ట్ రూపాల నుండి క్యూరేట్ చేయబడ్డాయి. అమూల్య, అంటే అమూల్యమైనది, లగ్జరీ యుటిలిటీ వస్తువుల ద్వారా భారతీయ కళలు, చేతిపనులను ప్రోత్సహించడం, చేతివృత్తుల వారికి గౌరవాన్ని సంపాదించడం అనే పెద్ద ఉద్దేశ్యంతో ప్రారంభించబడినది.
విలేఖరుల సమావేశంలో వివరాలను తెలియజేస్తూ భార్యాభర్తలు సుశాంత్ అగర్వాల్, త్రిషాలా అగర్వాల్, బంజారాహిల్స్‌లోని రోడ్ నంబర్ 12లో వస్తున్న



తమ తొలి స్టోర్ అనేక విధాలుగా ప్రత్యేకమైనదని ప్రకటించారు.
అమూల్యం హైదరాబాద్, వివాహ కానుకలకు అంకితం చేయబడింది, మరచిపోయిన కళ, క్రాఫ్ట్ రూపాలను వెలుగులోకి తీసుకువస్తుందిపిచ్వాయి,



జోధ్‌పూర్, ఉదయపూర్ కట్లరీ, క్రాకరీతో సహా ప్రసిద్ధ కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ కళాఖండాలు (ప్రస్తుతం అంబానీల హైప్రొఫైల్ వివాహానికి వారి ప్రత్యేకమైన వివాహ బహుమతుల కోసం వార్తల్లో ఉన్న కళాకారుల నుండి సేకరించబడ్డాయి) అని త్రిషాలా అగర్వాల్ తెలియజేశారు. భోజనం తినే పాత్రలు, తేనీటి కప్పులు మాట్లాడుతాయి. మొత్తం పెళ్లి కథను పెయింటిగ్ రూపకం లో చెబుతున్నాయి. మేము పురాతన భారతదేశం గురించి చెప్పే టేబుల్‌వేర్‌లను అందిస్తున్నాము, వివాహం ప్రత్యేకమైన భారతీయ వ్యవస్థ. భోజన పళ్ళెం, టీ కప్పులు, ట్రేలు, టేబుల్‌వేర్ పిచ్వాయ్, జోధ్‌పూర్, ఉదయ్‌పూర్, ఫిలిగిరి వంటి అద్దకం కళారూపాలకు జీవం పోస్తున్నాయని, సుశాంత్ తెలియ జేస్తున్నారు.
పిచ్‌వై టేబుల్‌వేర్ దానిలోని క్లిష్టమైన వివరాలు, రంగులు, శ్రీకృష్ణుని జీవితం, బోధనల వర్ణనల ద్వారా ఆకర్షణీయంగా ఉన్నాయి. జోధ్‌పూర్‌ను బ్లూ సిటీ అని పిలుస్తారు. టేబుల్‌వేర్ యొక్క కలెక్షన్ తగిన నిర్మాణ శైలిని కలిగి ఉంది కోటలు, రాజభవనాలు, దేవాలయాలు, హవేలీలు, ఇళ్ళు కూడా నీలిరంగు షేడ్స్‌లో ఆ పాత్రలపై చిత్రీకరించబడ్డాయి. ఈ జంట COVID19కి ముందు వారి అపార్ట్‌మెంట్‌లోని ఒక చిన్న గదిలో ఊరగాయ తయారీతో చిన్నగా ప్రారంభించారు. చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు నాలుగు సంవత్సరాల కష్టతరమైన పోరాటం తర్వాత, వారు తమ ప్రత్యేకమైన స్టోర్‌తో ముందుకు వస్తున్నారు. మేము నిజంగా స్వదేశీ స్టార్టప్‌లమని వారు గర్వంగా ప్రకటించారు.
ఈ జంట తమ పరిధిని అలాగే అనేక ఇతర నగరాలకు తమ విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నగరంలో ఈ రకమైన స్టోర్ ఒక్కటే. వివాహాలు ప్రత్యేకమైనవి, జీవితకాలంలో ఒకసారి జరిగే సందర్భాలు. ప్రతి ఒక్కరూ సందర్భానికి మంచిని కోరుకుంటారు. హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం దాదాపు 3 లక్షలకు పైగా వివాహాలు జరుగుతుండగా, అందులో దాదాపు 10,000 వివాహాలు పెద్ద పెద్ద వివాహాలు. అందుకు రూ. 3 నుండి 5 కోట్ల వరకు ఖర్చు చేస్తారు. హైదరాబాద్ వెడ్డింగ్ మార్కెట్ పరిమాణం ఖచ్చితంగా తెలియనప్పటికీ చాలా ముఖ్యమైనది. అటువంటి క్లయింట్లు మా ఉత్పత్తులను అందించాలనుకుంటున్నాము అని సుశాంత్ చెప్పారు.
మన దేశంలో ఏటా కోటి వివాహాలు జరుగుతాయి. ఇప్పుడు పెళ్లిళ్లు ఒక పరిశ్రమ. పరిశ్రమ పరిమాణం 5 లక్షల కోట్లు. ఇది సంవత్సరానికి 25 నుండి 30% చొప్పున పెరుగుతోంది. కాబట్టి మేము భారతదేశంలోని ఇతర మార్కెట్‌లను కూడా పరిశీలిస్తున్నామని వారు చెప్పారు. 'హైదరాబాద్ మైస్ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కన్వెన్షన్స్ అండ్ ఎగ్జిబిషన్స్) సిటీ. డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు ఇది నగరం. మా రకమైన ఉత్పత్తులకు గొప్ప అవకాశం ఉందని సుశాంత్ చెప్పారు.

# తాగు నీటి కష్టాలు తీరినట్టేనా..

**జయభేరి, అదిలాబాద్, మే 25:**



రాష్ట్ర రాజధాని హైదరబాద్ తాగునీటి గండాన్ని గట్టెక్కించేందుకు ఎల్లంపల్లి జలాశయ అదికారులు భగీరథ ప్రయత్నమే చేస్తున్నారు. మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల నడుమ గోదావరిపై నిర్మాణమైన ఎల్లంపల్లి మండుతున్న ఎండలతో ఎండి ఎడారిలా మారుతుండటంతో.. ఇన్‌టెక్ కాల్వలకు నీరొచ్చే అవకాశం లేకపోయింది. దీంతో అదనంగా మోటర్లను ఏర్పాటు చేసి కాల్వల్లోకి నీటిని ఎత్తిపోసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ భగీరథ ప్రయత్నం సక్సెస్ అయితే అబ్దుల్ కలాం సుజల స్రవంతి పథకంలో భాగమైన బ్రహ్మణపల్లి పంప్ హౌజ్ నుండి రాష్ట్ర రాజధానికి వర్షకాలం వరకు నీటి సరపరా కు డోకా లేనట్లే అంటున్నారు అధికారులు.ఎల్లంపల్లి ఎన్నడూ లేనంతగా అడుగంటిపోయి ఎడారిలా మారి తల్లడిల్లుతోంది. మండుతున్న ఎండలతో అడుగంటుతున్న ఎల్లంపల్లి 2016లో ఏర్పడిన తాగినీటి కష్టాలను పునారావృతం చేసేలా కనిపిస్తోంది. ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో 148 అడుగులకు గాను 140.5 అడుగుల నీటి మట్టం మాత్రమే ఉండటం.. 20 టీఎంసీలకు గాను 5.5 టీఎంసీల నీరు మాత్రమే జలాశయంలో నిల్వ ఉండటంతో డెడ్ స్టోరేజీకి సమీపంలోకి వచ్చి చేరింది. భానుడి భగభగలతో రోజుకు 160 క్యూసెక్కుల నీరు ఆవిర వుతుండగా.. 331 క్యూసెక్కుల నీరు హైదరబాద్ కు తాగునీటి అవసరాల కోసం ఎన్టీపీసీకి 121 క్యూసెక్కుల నీరు బ్రహ్మణపల్లి పంప్ హౌజ్ నుండి సరపరా అవుతోంది. బ్రహ్మణపల్లి పంప్ హౌజ్‌కు నీళ్లు చేర్చే ఇన్ టెక్ కాల్వకు సమీపంలో ఎల్లంపల్లి జలాశయ మట్టం 138.5 అడుగులకు పడిపోవడంతో పంప్ హౌజ్ కు నీరు చేరడం గగనమైంది. దీంతో అలర్ట్ అయిన హెచ్‌ఎండబ్ల్యుఎస్ అధికారులు ఎల్లంపల్లి జలాశయంలో వార్ జోన్ ను ఏర్పాటు చేసి, 120 హెచ్ పీ సామర్థ్యం ఉన్న 20 మోటర్ల ను యుద్ధ ప్రాతిపదికన బిగించి తాగునీటి కష్టాలకు చెక్ పెట్టే ప్రయత్నం మొదలు పెట్టారు.ఉదయం ఎర్రని ఎండలు.. సాయంత్రం ఒక్కసారిగా చల్లగా మారి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురుస్తున్నా.. భగీరథ ప్రయత్నాన్ని మాత్రం ఆపడం లేదు సిబ్బంది. అబ్దుల్ కలాం సుజల స్రవంతి పథకం ద్వారా హైదరబాద్ మెట్రోపాలిటిన్ సిటీకి నీరందించే ప్రయత్నం చేస్తున్నారు బ్రహ్మణపల్లి పంప్ హౌజ్ అధికారులు. పంప్ హౌజ్ ఇంఛార్జ్ సతీష్ ఆద్వర్యంలో జలాశయంలో ఎత్తిపోతల ద్వారా నీటిని కాల్వలోకి తరలించదుకు మోటర్లను బిగించే భగీరథ యత్నం చకాచకా సాగుతోంది. 25 సబ్మెర్సిబుల్ పంపులను నదిలో ఏర్పాటుచేసి అప్రోచ్ కాలువలోకి ఎత్తిపోయనున్నారు. జులై చివరి వారం నాటికి ఈ ప్రాజెక్టుకు ఇన్ఫ్లో ప్రారంభమవుతుంది. అప్పటి వరకు అప్రోచ్ కాలువలోకి నీటి ఎత్తిపోత తప్పనిసరని బ్రహ్మణపల్లి పంప్ హౌజ్ అధికారులు చెప్తున్నారు.2016 లో ఇదే పరిస్థితి ఎదురవడంతో ఆ ఏడాది 16 మోటర్లను నదిలో బిగించి ఇన్ టెక్ కాల్వలోకి ఎల్లంపల్లి జలాలను ఎత్తిపోశారు. ఈ ఏడాది హైదరబాద్ తోపాటు మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల మిషన్ భగీరథకు, ఎన్టీపీసీకి అత్యవసర మంచి నీటి సరపరా కోసం 120 హెచ్ పీ సామర్థ్యం ఉన్న మరో నాలుగు అత్యాధునిక సబ్మెర్సిబుల్ పంపులను నదిలో ఏర్పాటుచేసి ఇన్ టెక్ కాల్వలన నింపే ప్రయత్నం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు .ప్రస్తుతం ఎల్లంపల్లి ఇన్‌టెక్ వెల్ వద్ద 138 మీటర్ల మట్టం వద్ద నీళ్లు ఉండగా... భగీరథ ప్రయత్నంతో అప్రోచ్ కాలువల లోతును పెంచి ఇన్ టెక్ వెల్ లోకి నీరు వచ్చేలా భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. దీని ద్వారా మంచిర్యాల జిల్లాలోని తొమ్మిది మండలాలకు తాగు నీరందించే మిషన్ భగీరథ ఇన్ టెక్ వెల్ లను 140 మీటర్ల మట్టం ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. అందుకోసం జేసీబీల సాయంతో కాల్వలలను తవ్వించి గోదావరిలోని నీటిని పంప్ హౌజ్ లోకి మళ్లించే భగీరథ యత్నం చేస్తున్నారు ఎల్లంపల్లి అదికారులు. భగీరథ ప్రయత్నం సక్సెస్ అయితే వర్షకాలం ప్రారంభం వరకు ఇటు మంచిర్యాల జిల్లాకు తాగు నీటి గండం తప్పినట్టే.. అటు బ్రహ్మణపల్లి పంప్ హౌజ్ వద్ద సబ్ మెర్సిబుల్ పంపుల బిగింపు పూర్తయితే.. 140 అడుగులున్న గోదావరి నది గర్భం నుంటి పంప్ హౌజ్ అప్రోచ్ కాల్వలోకి నీరు ఎత్తిపోయడం షురూ అయితే రాష్ట్ర రాజదాని హైదరబాద్ జులై మొదటి వారం వరకు నిరంతరాయంగా తాగునీటి సరపరా చేసే అవకాశం ఉంటుంది. ఆలోగా అకాల వర్షాలతో ఒక్క టీఎంసీ వాటర్ వరద రూపంలో జలాశయంలోకి వచ్చినా తాగునీటి గండాన్ని ఈ ఏడాది గట్టెక్కినంటే అంటున్నారు ఎల్లంపల్లి అదికారులు.






# విజువల్ వండర్ కల్కి

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్అశ్విన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898'లో అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. 'కల్కి 2898' చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ చిత్రంలోని 'బుజ్జి' అనే వాహనాన్ని ఇటీవల పరిచయం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 'కల్కి 2898' చిత్రంపై అమితాబ్ బచ్చన్ ప్రశంసలు కురిపించారు. దర్శకుడు నాగ్అశ్విన్ సృజనాత్మకత, అద్భుత ఆలోచనాశక్తి తనను ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పారు. 'ఈ సినిమా షూటింగ్ చేస్తున్న సమయంలోనే భారీ విజయం తథ్యమనే భావన కలిగింది. ముఖ్యంగా కొన్ని సీన్స్ అద్భుతంగా అనిపించాయి. ఈ సినిమాను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. ఇక బుజ్జి పాత్ర సినిమాలో మరో అద్భుతం' అని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు. 'కల్కి ' షూటింగ్‌లో పాల్గొన్న నాటి నుంచి సినిమాపై అమితాబ్‌బచ్చన్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కమల్‌హాసన్, దీపికా పదుకోన్, దుల్కర్ సల్మాన్, దిశాపటానీ ఈ సినిమాలో కీలక పాత్రలను పోషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.



# దేనికైనా రెడీ..

విరూపాక్ష, పొలిమేర, పొలిమేర 2, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది కామాక్షి భాస్కర్ల. విభిన్నమైన క్యారెక్టర్లు చేసి మెప్పించింది. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి షాక్ ఇచ్చింది. ఇటీవల ఒక యూట్యూబ్ చానెల్‌తో చిట్‌చాట్‌లో హాట్ కామెంట్స్ చేసింది కామాక్షి. 'బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటే! కథానుగుణంగా పాత్ర ఉంటుంది. ఆ రోల్‌ను పండించడం నటిగా నా విధి. కథ, సన్నివేశం డిమాండ్ చేస్తే.. దుస్తులు లేకుండా నటించడానికి కూడా నేను సిద్ధం. ఈ రోజు ఉండి రేపు ఫేడ్ అయిపోయే ఇమేజ్, అందం గురించి పెద్దగా పట్టించుకోను. నేను మంచి డ్యాన్సర్‌ని. పాట నచ్చి, మంచి యాక్టర్ పక్కన అయితే స్పెషల్ సాంగ్ చేయడానికీ రెడీ. ఈ విషయాలన్నీ గుర్తుంచుకుని దర్శకులు ఆఫర్లు ఇవ్వాలి' అని చెప్పుకొచ్చిందీ చిన్నది.



# ముద్దుతో వాళ్లకే ఇబ్బంది

మిల్కీ బ్యూటీ తమన్నా పేరు చెబితే చాలు యువత గుండె వేగం పెరుగుతుంది. గ్లామర్‌తో కుర్రకారును, డ్యాన్స్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను కట్టిపడేసే ఈ బ్యూటీ.. స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతూనే స్పెషల్ సాంగ్స్‌తో అదరగొట్టింది. నెగెటివ్ క్యారెక్టర్ చేయడానికీ వెనుకాడబోనని 'మ్యాస్ట్రో' సినిమాతో నిరూపించుకుంది. గ్లామర్ రోల్స్ చేయడానికి ఏమాత్రం ఆలోచించని తమన్నా.. ముద్దు సీన్లకు కాస్త దూరంగానే ఉంది. అయితే, తాజాగా ఆ హద్దులను కాస్తా చెరిపేసింది. 'లస్ట్ స్టోరీస్ 2', 'జీ కర్దా' వెబ్ సిరీస్‌లలో శృంగార సన్నివేశాల్లో రెచ్చిపోయిందీ భామ. 'నటిగా అన్ని రకాల క్యారెక్టర్లు చేయాలి కదా! ఆ ఉద్దేశంతోనే శృంగార సన్నివేశాల్లో నటించకూడదని పెట్టుకున్న రూల్స్ బ్రేక్ చేశాను. ముద్దు సీన్లలో నటించే సమయంలో హీరోయిన్లు చాలా ఇబ్బంది పడతారు అని చాలామంది అనుకుంటారు. అయితే, అలాంటి సన్నివేశాల్లో నటించడానికి హీరోయిన్ల కంటే మగవాళ్లే ఎక్కువగా టెన్షన్ పడతారు.

# కామన్‌మ్యాన్ కథ

'ఎలాంటి సినిమాలు చేయాలనుకున్నానో.. ఎలాంటి ఎమోషన్లు నా సినిమాలో ఉండాలని కోరుకున్నానో.. ఎలాంటి కేరక్టర్ పోషించాలని ఆశించానో అవన్నీ వందశాతం కుదిరిన సినిమా 'భజే వాయువేగం' అని హీరో కార్తికేయ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఈ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌కు ఐశ్వర్య మీనన్ కథానాయిక. ప్రశాంత్‌రెడ్డి దర్శకుడు. యూవీ కాన్సెప్ట్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్ ఐమాక్స్‌లో ఘనంగా విడుదల చేశారు. కార్తికేయ ఇంకా మాట్లాడుతూ 'కమర్షియల్ ఎలిమెంట్స్ అన్నీ ఈ కథలో సహజంగా కుదిరాయి. చూస్తున్న వారు కథలో లీనమైపోతారు. మేమింత కాన్ఫిడెంట్‌గా ఉన్నామంటే కారణం దర్శకుడు ప్రశాంత్. మా టీమ్‌కు వెలకట్టలేని సంతృప్తినిచ్చిన సినిమా ఇది' అని చెప్పారు. ఇదొక ఎమోషనల్ థ్రిల్లర్ అని, పోస్ట్‌ప్రొడక్షన్‌కి ఎక్కువ సమయం తీసుకున్నామని, ఆ ఎక్స్‌పీరియన్స్ మీకు తెరపై తెలుస్తుందని, అసాధారణ సమస్యలో ఇరుక్కున్న ఓ కామన్‌మ్యాన్ అందులోనుంచి ఎలా బయటపడ్డాడు? అనే ప్రశ్నకు సమాధానమే ఈ సినిమా అని దర్శకుడు పేర్కొన్నారు. కథానాయిక ఐశ్వర్యమీనన్‌తో పాటు చిత్ర బృందం అంతా మాట్లాడారు. ఈ చిత్రానికి మాటలు: మధు శ్రీనివాస్, కెమెరా: ఆర్.డి.రాజశేఖర్.





# కేన్స్‌లో భారతీయ నటి సంచలనం

## ఉత్తమ నటిగా అనసూయ సేన్‌గుప్తా

ఫ్రాన్స్‌లో జరుగుతున్న 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కోల్‌కతాకు చెందిన అనసూయ సేన్ గుప్తా ఉత్తమ నటిగా పురస్కారాన్ని గెలుపొంది సంచలనం సృష్టించింది. 'ది షేమ్‌లెస్' చిత్రానికిగాను ఆమె ఈ అవార్డు అందుకుంది. ప్రతిష్టాత్మక కేన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో బెస్ట్ యాక్ట్రెస్ అవార్డు అందుకున్న తొలి భారతీయ మహిళగా అనసూయ రికార్డు సృష్టించింది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ముఖ్యమైన 'అన్‌సర్టెయిన్ రిగార్డ్' విభాగంలో ఆమె ఈ పురస్కారాన్ని దక్కించుకుంది. 'ది షేమ్‌లెస్' చిత్రాన్ని బల్గేరియన్ దర్శకుడు కాన్‌స్టాంటిన్ బొజనోవ్ తెరకెక్కించాడు. ఈ సినిమాలో రేణుక అనే వేశ్య పాత్రలో నటించింది అనసూయ. ఓ పోలీసును చంపి ఢిల్లీ వేశ్య వాటిక నుంచి పారిపోయిన రేణుక సెక్స్ వర్కర్ల కమ్యూనిటీలో ఆశ్రయం పొందుతుంది. అక్కడ పరిచయమైన ఓ అమ్మాయితో ఆమె ప్రయాణం ఎలా సాగిందన్నదే ఈ చిత్ర కథ. అనసూయ సేన్‌గుప్తాకు అవార్డు రావడం పట్ల పలువురు భారతీయ నటులు ఆనందం వ్యక్తం చేశారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com